క్లుప్తంగా

ఎన్‌ఎస్‌యూఐ గ్రామశాఖ అధ్యక్షుడిగా వంశీ


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మద్దిరాల : మద్దిరాల మండల పరిధిలోని రెడ్డిగూడెంలో ఎన్‌ఎస్‌యూఐ గ్రామశాఖను ఆ సంఘం మండల అధ్యక్షుడు కూజ ఎల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా గంగదరి వంశీ, ఉపాధ్యక్షుడిగా బర్పటి గణేష్, ప్రధాన కార్యదర్శిగా కొండ మధు, కోశాధికారిగా అకంటి రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నాగెల్లి మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించే క్విజ్ పోటీలకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కొండగడుపుల ప్రవీణ్, మామునూరి ఉపేందర్, వెంకటేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ జానయ్యకు స్నేహితుల అభినందన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో చదివిన అయిన బోడ జానయ్య హైదరాబాద్‌లోని మాదన్నపేట సీఐగా పనిచేస్తూ డీఎస్పీగా పదోన్నతి పొందడంతో ఆదివారం అప్పటి టెన్త్ బ్యాచ్‌కు చెంది న స్నేహితులు ఆయనను అభినందించారు. అభినందించిన వారిలో ఆదెపు వీరయ్య, శ్రీరాముల కృష్ణమూర్తి, తాడూరి శ్రీనివాసులు, ఆర్.వెంకట్‌రెడ్డి, నల్లగుంట్ల లింగయ్య, మాలి అనంతరెడ్డి, చెరుకు మల్లయ్య, కిషన్, కర్ర సత్తిరెడ్డి, హుస్సేన్, సంతోష్, వై.శ్రీను, జి.యాదయ్య, వెంకన్న, గిరి, సౌందర్య, వెంకట్రావ్, ఎం. వెంకన్న, ఆర్. వీరయ్య, దారాసింగ్, ఉమ, రమ, పద్మజ, శోభ తదితరులు ఉన్నారు.

పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు తరలిన నాయకులు


పాదయాత్రకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

పెన్‌పహాడ్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు ఆధ్వర్యంలో మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో శెనగాని రాంబాబు, భూక్య సందీప్‌రాథోడ్, కత్తి రవీందర్, భూక్య శివనాయక్, కేశగాని లక్ష్మణ్‌బాబు, నజీర్, వెంకట్‌రెడ్డి, ఒగ్గు సైదులు, రవి, జూకూరి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ బీజేపీ


తిరుమలగిరిలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వై.దీన్‌దయాళ్ కోరారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు వీరం లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మూల వెంకట్‌రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కె. సోమయ్య, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీలా సత్యనారాయణకు నివాళి


మాట్లాడుతున్న పెద్దిరెడ్డి గణేష్

సూర్యాపేట : సుధాకర్ పీవీసీ ప్లాస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్, సుధా బ్యాంకు మాజీ చైర్మన్, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మీలా సత్యనారాయణ నాలుగో వర్ధంతి సందర్భంగా ఆదివారం రాత్రి సుధాబ్యాంక్ ఆవరణలో సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ పాలకవర్గ సభ్యులు మీలా సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించారు. బ్యాంక్ ఉన్నతికి మీలా చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ ఎండీ మీల మహదేవ్, సుధా బ్యాంక్ ఎండీ పెద్దిరెడ్డి గణేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

కోదాడఅర్బన్ : యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లం కల్యాణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

టీఎస్ బీపాస్ పేరుతో దోపిడీ!

- సొమ్ము చేసుకుంటున్న అధికారులు
- సూర్యాపేటలో విచ్చలవిడిగా అక్రమ కట్టడాలు
- క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కరువు


సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం

సూర్యాపేట : టీఎస్‌బీపాస్ ఇటు ఇరిగేషన్.. అటు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. సూర్యాపేటలో నూతన భవంతులు పెద్ద ఎత్తున వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. నూతన భవనాలకు దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయికి వెళ్లి పర్యవేక్షించాల్సిన అధికారులు తొలుత పట్టించుకోవడం లేదు. తీరా పనులు మొదలు పెట్టిన తర్వాత అధికారులు నిర్మాణాల వద్దకు వెళ్లి సంబంధిత వ్యక్తుల నుంచి రూ.లక్షలు డిమాండ్ చేస్తున్నట్లు సాక్షి నిఘాలో తేలింది. మున్సిపాలిటీలో 48 వార్డులు, సుమారు 2 లక్షల జనాభా ఉంది. ఆయా వార్డుల్లో 32 వేల నివాస భవనాలు ఉన్నాయి. వీటిలో అనుమతి తీసుకున్న వాటితో పాటు అదనంగా నిర్మించినవి ఉన్నాయి. హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో ఇటీవల ఏడు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

అదనపు అంతస్తులు..

మున్సిపాలిటీలో ఏదైనా నిర్మాణం చేపడితే నూతన మున్సిపల్ చట్టం ప్రకారం టీఎస్‌బీపాస్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. కానీ చాలామంది టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అనుమతి పొందిన భవనాలతో పాటు అదనంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఇందులో పెంట్‌హౌస్ పేరుతో ఎక్కువగా ఉన్నాయి. వీటితో పాటు గతంలో నిర్మించిన భవనాలపై కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు.

వ్యవసాయ భూముల మార్పిడిలోనూ చేతివాటం!

మున్సిపాలిటీ పరిధిలోని వ్యవసాయ భూముల్లో నిర్మాణాలు చేపట్టే ముందు కమర్షియల్‌లోకి మార్చుకోవాలి. ఆ తర్వాతే భవన నిర్మాణ అనుమతికి దరఖాస్తు చేసుకోవాలి. కానీ అధికారులు వసూళ్లకు పాల్పడుతూ చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో వ్యవసాయ భూముల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలుస్తున్నాయి. ప్రధానంగా కొత్తగా ఏర్పడిన కాలనీలతో పాటు బైపాస్ రోడ్డు, ప్రధాన రహదారి వెంట, వెంచర్లలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. నిర్మాణాల కోసం ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పట్టణ ప్రణాళిక, ఇరిగేషన్ విభాగం అధికారులు పరిశీలించాలి. అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి సైట్‌ను పరిశీలించాల్సి ఉంటుంది. ఆ తర్వాత అవినీతికి పాల్పకుండా నిర్మాణలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంది. కానీ అలా జరగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన టీఎస్‌బీపాస్ వీరికి కాసుల వర్షం కురిపిస్తోంది.

మధ్యలో వచ్చి బేరసారాలు..

నూతన భవనాల పనులు ప్రారంభించినప్పుడు, జరుగుతున్న సమయంలోనూ ఆయా నిర్మాణాలను నిబంధనల ప్రకారం చేపడుతున్నారా లేదా అని అధికారులు పరిశీలించాలి. కానీ, అవేమి పట్టించుకోవడం లేదు. తీరా నిర్మాణాలు సగానికి చేరినప్పుడు, పూర్తయిన తర్వాత అధికారులు వెళ్లి అభ్యంతరం చెబుతుండడంతో యజమానులు బేరసారాలకు దిగుతున్నారు. అక్రమంగా భవనాలు నిర్మించిన యజమానుల నుంచి విస్తీర్ణాన్ని బట్టి రూ.50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు ముందస్తు అనుమతి పొందకుండా నిర్మాణాలు చేపట్టి అనంతరం అనుమతి కోసం దరఖాస్తు చేసుకునే క్రమంలోనూ చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తెలిసింది.

భట్టి విక్రమార్కకు వినతుల వెల్లువ


వినతిపత్రం అందిస్తున్న సీఆర్పీలు

భానుపురి : విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న సీఆర్పీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేటలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు షేక్ మహబూబ్ బాషా, కంచర్ల మహేందర్‌లు తమ సమస్యలను విన్నవించారు. 15 సంవత్సరాలుగా విద్యాశాఖలో పనిచేస్తున్న మమ్మల్ని క్రమబద్ధీకరించలేదని, సరైన వేతనం అందడం లేదన్నారు. రవాణా చార్జీలు, హెల్త్ కార్డులు ఏవి లేవని, చనిపోయిన సీఆర్పీలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకటరెడ్డి, కోశాధికారి కట్టా రాజు, మహిళా కార్యదర్శి అన్నపూర్ణ, సఫియా, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 50శాతం సీట్లు కేటాయించాలి..

దేశవ్యాప్తంగా ఓబీసీలకు 50శాతం టికెట్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ పాలసీని ప్రకటించినందున తెలంగాణలోనూ అదేవిధంగా అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని కోరుతూ తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.అంజియాదవ్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భట్టి పాదయాత్రకు ప్రజల్లో మంచి ఆదరణ వస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు భరోసా కల్పిస్తుందన్నారు.

సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని..

తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా, దళితబంధు పథకంలో అవినీతిపై సీబీఐ విచారణ చేపట్టేలా డిమాండ్ చేయాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జ్ఞానసుందర్ వినతిపత్రం అందించారు. అలాగే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పాల్వాయి పరశురాం ఇదే విషయాలపై వినతిపత్రం అందించారు.

ఆలయానికి మైక్‌సెట్ వితరణ

తిరుమలగిరి : తిరుమలగిరిలోని గణేష్ ఆలయానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రూ.25 వేలు విలువ చేసే మైక్ సెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామచంద్రం గౌడ్, కార్యదర్శి ఐతె శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, దాత సోమకుభేరుడు, లక్ష్మి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, నర్సయ్య, సూర్య, రాంబాబు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి తృతీయ వార్షికోత్సవాలు


బోనాలు ఎత్తుకెళ్తున్న మహిళలు


బొడ్రాయికి పూజలు చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని నూర్జహాన్‌పేట గ్రామంలో బొడ్రాయి 3వ వార్షికోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బొనాలు ఎత్తుకెళ్లి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య వెంకన్న, ఎంపీటీసీ వాంకుడోతు జ్యోతిసైదానాయక్, ఉప సర్పంచ్ భూక్య విజయ, శ్రీరాములు, జగన్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ముందంజ


తుంగతుర్తిలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

తుంగతుర్తి : సమాజంలో పేదలకు వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోందని వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ రామకృష్ణ అన్నారు. డాన్‌టు డస్క్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో వాసవిమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం వాసవి, వనితా గోల్డెన్ క్లబ్‌ను ప్రారంభించారు. వ్యవసాయదారులకు పారా, తట్టలు, పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనితాక్లబ్‌ల సభ్యులు ఉప్పుల వెంకటరమణ, లక్ష్మయ్య, బండారు వినయ్, వీణా, శ్రీనివాస్, ఓరుగంటి సత్యనారాయణ, బండారు దయాకర్, ఓరుగంటి శ్రీనివాస్, పాలవరపు సంతోష్, తల్లాడ వెంకన్న, సూర్యకళ, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ


నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న సత్యనారాయణ

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు రామంతాపూర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి కాసం సత్యనారాయణ తన మనుమడి పుట్టినరోజు, మనుమరాలి అక్షరాభ్యాసం సందర్భంగా ఆదివారం 150 మంది విద్యార్థులకు రూ.16,000 విలువగల నోట్ బుక్స్, స్కూల్‌బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు నోట్‌పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ, రేణుక, ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌రెడ్డి, శ్రీజ, రమేష్, నళిని, హేమమాళిని, మధుసూదన్ రెడ్డి, రషీద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌కు బెంచీల బహూకరణ


పసునూర్ మోడల్ స్కూల్‌లో బెంచీలను బహూకరిస్తున్న వాసవి, వనితాక్లబ్‌ల సభ్యులు

నాగారం : మండల పరిధిలోని పసునూర్ మోడల్ స్కూల్‌కు వాసవి, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో వాసవిక్లబ్ సభ్యులు ఆదివారం రూ.12,000 విలువ గల నాలుగు సిమెంట్ బెంచీలను బహూకరించారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ రామకృష్ణ మాట్లాడారు. సమాజంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి, వనితాక్లబ్ అధ్యక్షుడు బండారు వినయ్, వీణా, సభ్యులు గుమ్మడవెల్లి శ్రీనివాస్, తక్లడ శ్రీను, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ఓరుగంటి సత్యనారాయణ, బండారు విజయదయాకర్, ఓరుగంటి శ్రీనివాస్, పాలవరపు సంతోష్, తల్లాడ వెంకన్న, ఈగ శ్రీను, కేదారి, వీరన్న, నాగన్న, సూర్యకళ, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు బీమా చెక్కుల అందజేత


హైదరాబాద్‌లో చెక్కు అందజేస్తున్న బీసీ కమిషన్ సభ్యుడు కిషోర్ గౌడ్


పెన్‌పహాడ్ : సైదులుకు చెక్కు అందజేస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత

తిరుమలగిరి : తాటిపాములకు చెందిన మేకపోతుల శ్రీను తాటిచెట్టుపై నుండి పడి అంగ వైకల్యం పొందాడు. దీంతో అతడికి మంజూరైన రూ.5 లక్షల చెక్కును ఆదివారం హైదరాబాద్‌లో బీసీ కమిషన్ సభ్యుడు కోతి కిషోర్ గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల గౌడ సొసైటీ అధ్యక్షుడు కోల యాదగిరి గౌడ్, రమేష్ గౌడ్, కోల యాదగిరి, వెంకటయ్య, భిక్షం గౌడ్, మల్లయ్య, అనిల్, సైదులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని తంగెళ్లగూడెం గ్రామానికి చెందిన పందుల సైదులు సంవత్సరం క్రితం తాడి చెట్టుపై నుంచి పడి గాయాలపాలయ్యాడు. దీంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల సహకారంతో అతడికి రూ. 5లక్షల ప్రమాద బీమా చెక్కు మంజూరైంది. ఆదివారం హైదరాబాద్‌లోని కోకాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సూర్యాపేట ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత ఆదివారం బాధితుడికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ దేశగాని శ్రీనివాస్‌గౌడ్, పెద్దగౌడ్, దేశగాని నర్సయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాప్‌లు లేక తాగునీరు వృథా

చిలుకూరు : మండల కేంద్రంలోని 10వార్డులో తాగునీరు వృథాగా పోతుంది. మంచినీటి నల్లాకు మూతలు లేకపోవడంతో కొన్ని రోజులుగా నీరు వృథాగా పోవడంతో పాటు వీధులు బురదమయం అవుతున్నాయని ఆ వార్డు ప్రజలు వాపోతున్నారు. ఈ విషయంపై గ్రామసర్పంచ్‌కు, కార్యదర్శికి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే నల్లాకు మూతలు ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

29న జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలి


నాగారంలో మాట్లాడుతున్న నాయకులు


తుంగతుర్తి : కాశీతండాలో..


జాజిరెడ్డిగూడెంలో మాట్లాడుతున్న ఉపేందర్

తుంగతుర్తి : తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 29న జరిగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభను విజయవంతం చేయాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు కోరారు. ఆదివారం మండల పరిధిలోని కాశీతండా, సింగారంతండాలలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొంటారని, ఈ సభకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు మహబూబా, పద్మశంకర్, ఎంపీటీసీ మట్టపల్లి కవిత, బీఆర్‌ఎస్ నాయకులు సైదులు, మీరాసాబ్, బిచ్చునాయక్, మల్లేపాక రాములు, వీరయ్య, సుధాకర్, శ్రీను, రమేష్, వెంకన్న, సోమయ్య, సోమేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో ఈ నెల 29న జరిగే ప్రగతి నివేదన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ కోరారు. ఆదివారం జాజిరెడ్డిగూడెంలో జరిగిన బీఆర్‌ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డిలు హాజరయ్యే సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

29న కేటీఆర్ బహిరంగ సభ

నాగారం : తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 29న జరిగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న జరగాల్సిన కేటీఆర్ బహిరంగ సభ 29కు వాయిదా పడిందని తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మంత్రి కేటీఆర్ వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, అనంతరం జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. కేటీఆర్ పాల్గొనే బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యారాల రాంరెడ్డి, దోమల బాలమల్లు, పాదిల రమేష్, గుంటకండ్ల ముకుందారెడ్డి, యారాల నర్సింహారెడ్డి, కూరం వెంకన్న, చిప్పపల్లి సోమయ్య, ఈదుల కిరణ్, మల్లేష్, రాములు, తరాల ఆంజనేయులు, తీగుళ్ల ప్రశాంత్, మురళీ, యాదగిరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకత్వంలోనే దేశం సురక్షితం


మాట్లాడుతున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి : భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోనే దేశం సురక్షితంగా ఉంటుందని, దేశం గొప్పనా, పార్టీ గొప్పనా, వ్యక్తి గొప్పనా అంటే దేశం గొప్పది అని చెప్పే పార్టీ భారతీయ జనతా పార్టీ అని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎమర్జెన్సీడే సమావేశంలో వారు మాట్లాడారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో అప్రజాస్వామికంగా ఎమర్జెన్సీ విధించారని తెలిపారు. ప్రశ్నించిన వారందరినీ జైలులో పెట్టించారని అన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఆర్‌ఎస్‌ఎస్ మాత్రమే దేశవ్యాప్తంగా పోరాటం చేసి విజయం సాధించిందని తెలిపారు. తెలంగాణలో కేసీఆర్ నియంతృత్వ విధానాన్ని అవలంబిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ విధించారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదులను పెంచి పోషిస్తోందని, దేశం సురక్షితంగా ఉండాలంటే అది బీజేపీకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, నాయకులు మన్మథరెడ్డి, సలిగంటి వీరేంద్ర, అబీద్, వెంకట్‌రెడ్డి, మీర్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా సంతోష్



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా రెండోసారి ఈదునూరి సంతోష్‌ముదిరాజ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామంలో నిర్వహించిన సంఘం ఎన్నికలో వైస్ చైర్మన్‌గా కర్కాని రమేష్, కార్యదర్శిగా సార్ల శ్రీను, డైరెక్టర్లుగా సార్ల పెద్ద లక్ష్మయ్య, కనుకు సత్యనారాయణ, నిద్ర రాజు, కర్కాని సైదులు, కె.నరేష్, కె.సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్‌ముదిరాజ్ మాట్లాడారు. తనని రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైట్ల వెలుగులేవీ..?


రామన్నగూడెం వద్ద హైవేపై సెంట్రల్ లైట్లు వెలగక ఏర్పడిన అంధకారం


అర్వపల్లి : స్తంభాలు విరిగిపోయిన ప్రదేశం

- లైట్లు వెలగక అంధకారంలో జాతీయ రహదారి
- చీకటితో నిత్యం ప్రమాదాలు

అర్వపల్లి : సూర్యాపేట–జనగామ 365బీ జాతీయ రహదారిపై జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం వద్ద కొద్ది రోజులుగా సెంట్రల్ లైట్లు పనిచేయక అంధకారంగా మారింది. ఈ గ్రామంలో హైవేపై సుమారు 350 మీటర్ల పొడవునా గతంలో 22 సెంట్రల్‌లైట్ స్తంభాలను బిగించారు. స్తంభానికి రెండు చొప్పున రహదారికి ఇరువైపులా సెంట్రల్‌లైట్లను బిగించారు. అయితే ఈ లైట్ల నిర్వహణ సరిగాలేక తరచు పనిచేయడం లేదు. దీనికి తోడు హైవేపై వెళ్లే వాహనాలు ఢీకొని మూడు స్తంభాలు విరిగిపోయాయి. అలాగే రెయిలింగ్, మీడియన్లు ధ్వంసమయ్యాయి. ఇక్కడ ఏర్పాటు చేసిన సెంట్రల్ లైట్ స్తంభాలలో కేవలం రెండు స్తంభాలకు చెందిన నాలుగు లైట్లు మాత్రమే వెలుగుతున్నాయి. మిగిలిన లైట్లు వెలగడం లేదు.

అంధకారంగా హైవే..

సెంట్రల్ లైట్లు వెలగక రామన్నగూడెం వద్ద హైవేపై అంధకారంగా మారింది. సాయంత్రం అయితే చీకటిగా మారుతుంది. దీంతో ఈ ప్రదేశంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. లైట్లు పనిచేయని విషయమై రోడ్డు నిర్మాణ కంపెనీ కాంట్రాక్టర్‌కు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని గ్రామస్తులు, వాహనచోదకులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సెంట్రల్ లైట్లకు మరమ్మతు చేసి పునరుద్ధరించాలని కోరుతున్నారు.

లైట్లు వెలగక ప్రమాదాలు



మా గ్రామం వద్ద హైవేపై సెంట్రల్ లైట్లు కొన్ని రోజుల నుంచి వెలగడం లేదు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కేవలం నాలుగు లైట్లు మాత్రమే పనిచేస్తున్నాయి. వెంటనే లైట్లకు మరమ్మతులు చేపట్టాలి.

– వజ్జె సాయి, రామన్నగూడెం

హైవే అధికారులకు తెలిపాం



రామన్నగూడెం వద్ద హైవేపై తరచుగా సెంట్రల్ లైట్లు వెలగడం లేదు. ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు హైవే అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం. అయినా ప్రయోజనం లేదు. లైట్లకు మరమ్మతు చేయించి వినియోగంలోకి తేవాలి.

– పీరమ్మ, సర్పంచ్, రామన్నగూడెం

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఆకారపు రమేష్



తుంగతుర్తి : తెలుగుదేశం పార్టీ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా తుంగతుర్తి మండలం బండరామారం గ్రామానికి చెందిన ఆకారపు రమేష్‌ను ఆదివారం నియమించారు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం ఆకారపు రమేష్ మాట్లాడారు. తనను నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌కు, టీడీపీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి


విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న భాస్కర్

ఆత్మకూర్(ఎస్) : సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో మండలంలోని సంఘబంధాల మహిళలకు లింగ సమానత్వంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ మండల ఇన్‌చార్జ్ వత్సవాయి లలిత, ఆర్గనైజర్లు సైదులు, జయలలిత, అలివేలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సాయం

నూతనకల్ : తాళ్లసింగారం గ్రామానికి చెందిన గునగంటి మహేష్, బాషిపాక వెంకటమ్మ, బాషిపాక నర్సయ్యలు ఇటీవల మృతి చెందారు. దీంతో సర్పంచ్ చూడి లింగారెడ్డి, బీఆర్‌ఎస్ రైతు సంఘం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు తాడూరి సైదులు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేష్, గుండు లింగయ్య, గొల్లమల్ల భాస్కర్, మట్టపల్లి వెంకన్న, మరికంటి సంజీవ, పతంగి లింగయ్య పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ జాతర

నడిగూడెం : మండల కేంద్రంలో గంగమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని పూజలు చేశారు.